




# కరపత్రం

SINCE 2014

గురువారం ఆగస్ట్ 13, 2026 | సంపుటి : 2 | సంచిక : 302 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




## డిఫాల్టర్ మిల్లర్ల నుంచి బకాయిల వసూళ్లు

- మిలర్ల బ్లాక్‌మెయిల్‌ను ఎట్టి పరిస్థితిలో సహించం
- డిఫాలర్ల మిల్లులను మహిళలకు అప్పగించాలి
- పౌరసరఫరాల శాఖ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం



**హైదరాబాద్,ఆగస్ట్12 :** సివిల్ సప్లయిస్ శాఖలో డిఫాల్ట్ అయిన రైస్‌మిల్లర్ల నుంచి బకాయిలను వసూల్ చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు. బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశంచేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశిరచారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## సిఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ భేటీ

- ఆర్మీరిక్రూట్‌మెంట్‌లో యువతకు ప్రోత్సాహం ఇవ్వాలని వినతి
- అవసరమైన శిక్షణ ఇవ్వడానికి ప్రభుత్వం సిద్దంగా ఉందని వెల్లడి


2లో..

**హైదరాబాద్,ఆగస్ట్12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

## మహారాష్ట్ర సిఎస్‌తో సంజయ్ జాజు భేటీ

- తెలంగాణ అభివృద్ధి తదితర అంశాలపై చర్చ


2 లో

**హైదరాబాద్,ఆగస్ట్12 :** తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు బుధవారం ముంబైలో మహారాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజేష్ అగర్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి ప్రగతి, 'రైజింగ్ తెలంగాణ?2047' విజన్ తదితర అంశాలను వివరించారు. తెలంగాణ-మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఉన్న సత్సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడం, పరస్పర సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం వంటి అంశాలపై ఇరువురు చర్చించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిఎండి సి.ఎస్. శెట్టిను



## మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

- ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ ఆవిష్కరించిన మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్12 :** భారత మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ బయోగ్రఫీని ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించారు. 'ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్: మై లైఫ్, మై స్ట్రగుల్స్' పుస్తకాన్ని బుధవారం విడుదల చేశారు.

2 లో



## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

- అపరిచితుల ఫోన్లకు సమాధానం ఇవ్వరాదు
- సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణీంద్ర హెచ్చరిక

**ఖమ్మం,ఆగస్ట్12 :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల మాటలు నమ్మి వ్యక్తిగత, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణీంద్ర సూచించారు.



## రాయదుర్గం భూదోపిడీని అడ్డుకుంటాం

» గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం: దాసోజు శ్రవణ్

**హైదరాబాద్,ఆగస్ట్12 :** రాయదుర్గంలో జరుగుతున్న ఈ భూ దోపిడీని అడ్డుకుని తీరుతామని దీనిమీద గవర్నర్, సీఐడీ, సీబీఐ దగ్గరికి పోతామని బిఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ అన్నారు. బుధవారం రాయదుర్గం మల్కం చెరువు ఎదురుగా నిర్మిస్తున్న పీఎం ఏక్తా యూనిటీ మాల్ నిర్మాణ స్థలాన్ని బీఆర్ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు.

2 లో

## నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

» వాటాల్లో బిఆర్ఎస్ వల్లే తెలంగాణకు నష్టం

» అసత్యాలను ప్రచారం చేయడం అలవాటు చేసుకున్న కెటిఆర్

» మీడియా సమావేశంలో మండిపడ్డ మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఆగస్ట్12 :** తెలంగాణ నీటి వాటా విషయంలో ఎక్కడా రాజీపడబోమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. నీటి వాటాల్లో తెలంగాణకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నష్టం చేసిందని విమర్శించారు. బుధవారం గాంధీ భవన్‌లో ఆయన మాట్లాడుతూ.. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరవుతామని తెలిపారు. నీటి వాటాపై బలంగా కొట్లాడుతామని పేర్కొన్నారు. అసత్యాలతో ప్రజలను పక్కదోవ పట్టిస్తున్నారంటూ బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌పై మండిపడ్డారు. కేసీఆర్ ఫాం హౌస్‌లో పండిన వరికి వచ్చిన ధర ఎంతో చెప్పాలంటూ కేటీఆర్‌ను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. తాము కోటిన్నర రూపాయిలకు ఇచ్చిన భూమిని బీఆర్ఎస్ ప్రభుత్వం రూ. 90 లక్షలకే ఇచ్చిందని గుర్తు చేశారు.

మిగతాద్ది 2 లో


2లో..

## తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి

- ఇళ్ల కేటాయింపులో రాష్ట్రానికి ప్రాధాన్యం ఇవ్వండి
- కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్‌కు పొంగులేటి వినతి

**న్యూఢిల్లీ,ఆగస్ట్12 :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## రేవంత్ సోదరుల భూకుంభకోణం నిజం

- మేం టి హబ్‌ను తెస్తే..వారు అనుముల హబ్స్‌తో దోపిడీ
- మరోమారు ఎక్స్ వేదికగా కెటిఆర్ విమర్శలు


2లో..

**హైదరాబాద్,ఆగస్ట్12 :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరులు భూకుంభకోణాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపణలు గుప్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాలని ఎద్దేవా చేశారు. నిజమైన స్టార్టప్‌లు ఎదగాలని, నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కాలని తాము కష్టపడి టి హబ్‌ను 'ను నిర్మిస్తే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తన కుటుంబ ప్రయోజనాల కోసం 'అనుముల హబ్స్' ఏర్పాటు చేయడంలో బిజీగా ఉన్నారని విమర్శించారు. ఇది ఫ్యామిలీ-రన్.. ఫ్యామిలీ-డ్రైవ్.. జీరో ఇన్నోవేషన్.. జీరో ఎంఎ÷-లాయీస్ స్కామ్ అంటూ ఆరోపించారు.

మిగతాద్ది 2 లో

## మహిళా సంఘాలకు మిల్లింగ్‌లో అవకాశం

» సిఎం నిర్ణయాన్ని స్వాగతించిన మంత్రి సీతక్క



**హైదరాబాద్,ఆగస్ట్12 :** మహిళా సంఘాలకు మిల్లింగ్ బాధ్యతలు అప్పగించే విషయంలో సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా ఈ నిర్ణయం ఉందని కొనియాడారు.

## నేత కార్మికుడి హత్య దుర్మార్గపు చర్య

» రాజకీయ కక్షల కోసం సామాన్యుడిని చంపేస్తారా

» కార్మికుడి కుటుంబానికి న్యాయం చేయాలి

» అసలు హంతకులను పట్టుకుని శిక్షించాలి

» వెంకటేశం కుటుంబాన్ని పరామర్శించిన కెటిఆర్


మిగతాది 2లో

**రాజన్నసిరిసిల్ల,ఆగస్ట్12 :** సిరిసిల్లలో హత్యకు గురైన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వెంకటేశం మృతి పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన కేటీఆర్ ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు. పార్టీ తరఫున అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీనిచ్చారు. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. ఈ చిన్నారి పేరు ప్రసన్న. ఐదో తరగతి చదువుతోంది. క్షుద్ర రాజకీయాలు, చిల్లర రాజకీయాల వల్ల ఈ పాప తండ్రిని కోల్పోయింది.

## లండన్ ఎంపి ఉదయ్ నాగరాజుకు సన్మానం




**కరీంనగర్,ఆగస్ట్12 :** హుస్నాబాద్ నియోజకవర్గం శనిగరం గ్రామానికి చెందిన చెందిన ఉదయ్ నాగరాజు యునైటెడ్ కింగ్డమ్ హౌస్ ఆఫ్ లార్డ్స్ సభ్యునిగా ఎన్నికయ్యారు. ఇటీవల సొంతూరుకు వచ్చిన ఆయనను సిద్దిపేటలో మాజీ జడ్పీటీసీ తన్నీరు శరత్ రావు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి తన్నీరు హరీశ్ రావు, మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ హాజరయ్యారు. తెలంగాణ ప్రాంతం నుంచి లండన్ పార్లమెంటు సభ్యునిగా ఎన్నికై ప్రపంచవ్యాప్తంగా తెలంగాణ ప్రతిష్టను ఇనుమడింపజేసిన ఉదయ్ నాగరాజు నియోజకవర్గంతో పాటు రాష్ట్రానికి గర్వకారణం అని బీఆర్ఎస్ నాయకులు కొనియాడారు. భారత్- యూకే సంబంధాలు మరింత బలోపేతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో చిగురుమామిడి మండలానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాసరెడ్డి, సాంబారి కొమురయ్య పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ముఖ్యంగా బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులు, టెలికాం సిబ్బంది పేరుతో ఫోన్ చేసి ఓటీపీ, ఏటీఎం పిన్, బ్యాంకు వివరాలు అడగడం, వాట్సాప్ లేదా ఇతర సామాజిక మాధ్యమాల్లో ఉద్యోగాలు, బహుమతులు, లోన్ల పేరుతో లింకులు పంపి డబ్బులు వసూలు చేయడం వంటివి జరుగుతున్నాయని అన్నారు. డిజిటల్ అరెస్టు పేరుతో భయపెట్టి నగదు బదిలీ చేయించడం వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణీంద్ర మాట్లాడుతూ.. ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా నిలిచిపోతుందని లేదా పోలీసు కేసు నమోదైందని బెదిరించినప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులను నేరుగా సంప్రదించాలని తెలిపారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకూడదని, ఓటీపీ లేదా పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్పకూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత సైబర్ క్రైమ్ విభాగానికి సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా సైబర్ నేరాలను చాలా వరకు అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఈ సదస్సు ద్వారా సైబర్ నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ప్రజల సందేహాలను నివృత్తి చేశారు.

## సిఎం రేవంత్‌తో లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ భేటీ

మొదటిపేజీ తరువాయి

దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని

లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మాజీరాష్ట్రపతి కోవింద్ బయోగ్రఫీ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కోవింద్‌తో తనకున్న సుదీర్ఘ అనుబంధాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. రాష్ట్రపతిగా కోవింద్ అందించిన మార్గదర్శకత్వం, తనపై చూపిన ఆప్యాయత, ఆత్మీయత తనకు ఎంతో విలువైనవని పేర్కొన్నారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక దిశలో రామ్‌నాథ్ గొప్ప కృషి చేశారని, ఆయన చేసిన సూచనలు దేశాన్ని కొత్త దిశలో నడిపించనున్నాయని తెలిపారు. 'నాకు కోవింద్ చాలా కాలంగా తెలుసు. ఆయన సామర్థ్యాలను నేను సుదీర్ఘకాలంగా తెలుసుకునే అవకాశం లభించింది. ఈ ఆత్మకథ భారత ప్రజాస్వామ్యం, సమాజానికి చిరస్మరణీయ వారసత్వంగా నిలుస్తుంది. రాష్ట్రపతి పదవిలో ఉన్న సమయంలో కోవింద్ ఇచ్చిన సూచనలు, చూపిన ప్రత్యేకమైన ఆప్యాయత నాకు ఎంతో విలువైన ఆస్తిగా నిలిచాయి. ఆయన జీవిత అనుభవాలు, ఎదుర్కొన్న సవాళ్ల నుంచి దేశ యువత ఎంతో నేర్చుకోవచ్చు. ఆయన ఆలోచనలు, అనుభవాలను కొత్త తరం తెలుసుకోవాలి. పుస్తకానికి ట్రయంఫ్ ఆఫ్ ది ఇండియన్ రిపబ్లిక్ అనే పేరు పెట్టడం ఎంతో సముచితం. కోవింద్ జీవితంలో ఎదురైన పోరాటాలు వ్యక్తిగతమైనవే కానీ. వాటి ఫలితంగా సాధించిన విజయం మాత్రం భారత గణతంత్రానికి, దేశ ప్రజాస్వామ్యానికే చెందుతుందన్న సందేశం ఈ శీర్షికలో ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు.

## నేత కార్మికుడి హత్య దుర్మార్గపు చర్య

మొదటిపేజీ తరువాయి

ఎందుకు ఆమె తండ్రి చనిపోయాడు.. ఏదైనా చేసి రాజకీయ లబ్ది పొందాలే. అవసరమైతే మనుషుల ప్రాణాలు తీసైనా సరే.. చంపేసి అయినా సరే రాజకీయంగా బద్నాం చేయాలే.. అనే ఒకే ఒక చిల్లర ప్రయత్నంలోవెంగళ వెంకటేశం మన మధ్యలో లేకుండా పోయారు. వాళ్ల భార్య, పాప, తల్లిని అనాథలను చేసి ఆయన పోయారు. రాష్ట్ర రాజకీయాల్లో 20 ఏండ్లుగా నేను కూడా ఉన్నా. ఇంకా చాలా పెద్దలు ఇక్కడ సీనియర్లు కూడా ఉన్నారు. నేను ఎన్నడూ ఇంత దిగజారుడు రాజకీయం, ఇంత దరిద్రపుగొట్టు రాజకీయం జీవితంలో కూడా చూడలేదన్నారు. మా నాన్న రాలేదు..మూడు రోజులు నేను తినలేదు అని ఆ పాప ఏడుస్తూ చెప్తుంటే మనస్సున్న మనిషి కళ్లల్లో నీళ్లు తిరగక మానవు. గుండె ద్రవించక మానదని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. మమ్మల్ని రాజకీయంగా ఎదుర్కోవాలి అనుకుంటే ఎన్నికల్లో తలపడొచ్చు? లేదా నాయకులతో విమర్శలు చేయొచ్చు. మీరు ఇప్పటికే చేస్తున్నట్టుగా కేసులుపెట్టొచ్చు.. వేధించొచ్చు. కానీ మధ్యలో సామాన్యులను సమిధలుగా చేసి, బలిపశువులను చేసి వాళ్ల జీవితాలను ఆగం చేస్తే ఏమొస్తదని కాంగ్రెస్ పార్టీ నాయకులను అడుగుతున్నా. చనిపోయింది వెంకటేశం.. అరెస్ట్ చేసింది చోటామోటా కాంగ్రెస్ నాయకులను. కానీ ఆ చోటమోటా కాంగ్రెస్ పార్టీ నాయకులు కేవలం పాత్రదారులు మాత్రమే. అసలు సూత్రదారులు పెద్దవాళ్లు వెనకాల ఉన్నరు.. తప్పించుకున్నారు. కానీ మేం వదిలిపెట్టం. వెంకటేశం భార్య మమ్మల్ని అడిగింది. అన్నా న్యాయం జరిగేదాకా మాతో ఉండండి అని అడిగింది. ఇల్లుతో ఇబ్బందికరంగా ఉంది. కొత్త ఇల్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ నాయకుల దగ్గరకుపోతే దాని కోసం నెలరోజులుగా తిప్పించుకుని ఇవాళ ఈ పరిస్థితి తెచ్చారని కేటీఆర్ మండిపడ్డారు. అందుకే నేనిప్పుడే కలెక్టర్‌తో మాట్లాడి చెప్పిన.. మీరు ఇల్లు ఇస్తరా.. ఇవ్వండి లేదా మా పార్టీ తరపున మేం ఇల్లు కట్టిస్తమనిచెప్పినం. ఇప్పుడు ఆ పాపకు 11 ఏండ్లు. ఆమె పేరు మీద రూ.3 లక్షలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినం. ఆమె 18 ఏండ్లు నిండి మేజర్ అయిన తర్వాత మెచ్యూర్ అయ్యేలా డిపాజిట్ కూడా చేశాం. ఆ పాప పదోతరగతి దాకా నేనే చదివిపిస్తానని చెప్పా. చంపి ఆత్మహత్యగా చిత్రీకరించాలనేచిల్లర ప్రయత్నం స్థానిక సిరిసిల్ల కాంగ్రెస్ నాయకత్వం చేసిందో ఇదిఎన్నటికీ కూడా క్షమించరాని నేరం. సభ్య సమాజం కూడా అసహ్యించుకునే దుర్మార్గమైన పరిస్థితని అన్నారు. దయచేసి ఈ కుటుంబానికి న్యాయంచేయాలని పోలీస్ అధికారులను కోరుతున్నానని అన్నారు. ప్రజాప్రతినిధిగా డిమాండ్ చేస్తున్నా. వదిలిపెట్టమని కేటీఆర్ హెచ్చరించారు.

## రాయదుర్గం భూదోపిడీని అడ్డుకుంటాం

మొదటిపేజీ తరువాయి

రాయదుర్గంలో రూ.1700 కోట్ల విలువైన 7 ఎకరాల భూమిని రేవంత్ రెడ్డి పీఎం ఏక్తా మాల్ నిర్మాణం పేరుతో తన బినామీ సంస్థలకు ఎలాంటి టెండర్లు లేకుండా కట్టబెట్టారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఎంత పెద్ద నేరస్థుడో ఆయనకి కొమ్ము కాస్తున్న అధికారులు కూడా అంతే నేరస్థులని మండిపడ్డారు. ఈ ప్రాజెక్టు కోసం గవర్నమెంట్ రూ.200 కోట్లు లోన్ ఇచ్చింది. రేవంత్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ వాళ్లకు కళ్లే కనబడటం లేదా అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బినామీ కంపెనీని నడుపుతున్నది ఐఏఎస్ జయేష్ రంజన్, ఐఎఫ్ఎస్ ఆఫీసర్ విష్ణువర్ధన్ రెడ్డి అని ఆరోపించారు. ఇష్టం వచ్చినట్లు దొంగ అగ్రిమెంట్లు, టెండర్లు చేసి వేల కోట్ల రూపాయలు పందికొక్కుల లాగా దోచుకుని తింటాము అంటే కర్రు కాల్చి అధికారులకు కూడా వాతలు పెడతామన్నారు.

# తెలంగాణ పేదలకు ఇళ్ల సౌకర్యం పెంచండి

మొదటిపేజీ తరువాయి

బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి . రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్ 2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బ్జడెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు. కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చి ఖఓంజ-ఉ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు రాష్ట్రవ్యాప్తంగా

'ఆవాస్ ప్లస్?2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ పేరుకుపోయినందున, ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు. ఇకపోతే కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాల్సిందిగా పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని, అది చారిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేష్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.

## నీటివాటాలపై రాజీపడే ప్రసక్తి లేదు

మొదటిపేజీ తరువాయి

నిబంధనల మేరకే భూ కేటాయింపులు జరిగాయని ఆయన వివరించారు. 5 ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పారు. కేటీఆర్ చెబుతున్న రూ. 200 కోట్లు ఎక్కడివో చెప్పాలని నిలదీశారు. హిల్ట్ పాలసీ వల్ల హైదరాబాద్ ప్రజలకు మేలు జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. పారిశ్రామిక వేత్తలను భయపెట్టడం కేటీఆర్‌కు మంచిది కాదని అన్నారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరైనది కాదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడికి హితవు పలికారు. రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన ఆరోపణలపై మంత్రి శ్రీధర్‌బాబు స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎకరా భూమిని రూ.90 లక్షలకే కేటాయించారని, తమ ప్రభుత్వం నిబంధనల ప్రకారం ఎకరా కోటిన్నర లెక్కన కేటాయించినట్లు స్పష్టం చేశారు. ఐదు ఎకరాల భూమిని రూ.7.5 కోట్లకు ఇచ్చామని చెప్పిన శ్రీధర్‌బాబు.. కేటీఆర్ చెబుతున్న రూ.200 కోట్ల లెక్కలు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలని డిమాండ్ చేశారు. అసత్య ప్రచారంతో ప్రజలను పక్కదోవ పట్టించొద్దని కేటీఆర్‌కు మంత్రి సూచించారు. హిల్ట్ పాలసీతో హైదరాబాద్ ప్రజలకు ప్రయోజనం చేకూరుతుందని.. పారిశ్రామికవేత్త లను భయపెట్టడం, తెలంగాణ అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదని హితవు పలికారు. నీటి వాటాల విషయంలో తెలంగాణ ప్రయోజనాలపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని మంత్రి స్పష్టం చేశారు. జీఆర్ఎంబీ సమావేశానికి హాజరై తెలంగాణకు రావాల్సిన నీటి వాటాల కోసం బలంగా వాదిస్తామని శ్రీధర్‌బాబు వెల్లడించారు. తమపై ఉన్న కోపాన్ని తెలంగాణ ప్రజలపై చూపవద్దని ఆయనకు సూచించారు. బీఆర్ఎస్ గోబెల్స్ ప్రచారాన్ని ప్రజలు నమ్మలేద పేర్కొన్నారు. అందుకే ఎంపీ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆ పార్టీని ఓడించారని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

## ఎన్డీఎస్ఏ సూచనలు మేరకు నడుచుకోండి

### మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల సిఎం దిశా నిర్దేశం

గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని దిశానిర్దేశర చేశారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశర చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలని సీఎం ఆదేశించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. దేవాదుల నుంచి 9 పంపులతో ఎత్తిపోతల చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల్లో చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టుల కింద పెండింగ్‌లో ఉన్న పరిహారం, పునరావాస చెల్లింపులు వేగవంతం చేయాలని సూచించారు. ముంపు గ్రామాలపై అధికారులు క్షేత్రస్థాయి వాస్తవ నివేదిక ఇవ్వాలని నిర్దేశిరచారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ పరిహారం పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉందని వివరించారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపుపై సమగ్ర అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌ను నియమిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ ఆమోదం

కేరళ రాష్ట్రం పేరును అధికారికంగా కేరళంగా మార్చే పక్రియలో మరో కీలక అడుగు పడింది. కేరళ పేరు మార్పు బిల్లుకు రాజ్యసభ బుధవారం ఆమోదం తెలిపింది. దీంతో లోక్‌సభ, రాజ్యసభ రెండింటిలోనూ బిల్లు ఆమోదం పొందింది. 'కేరళ బిల్లు-2026'ను లోక్‌సభ మంగళవారం ఎలాంటి చర్చా లేకుండానే ఆమోదించింది. రాష్ట్రం పేరును 'కేరళం'గా మార్చాలని కోరుతూ కేరళ శాసనసభ 2024లో తీర్మానం చేసింది. మలయాళంలో రాష్ట్రాన్ని సాధారణంగా 'కేరళం'గా పిలుస్తుండగా, రాజ్యాంగంలోని అధికారిక పేరు మాత్రం 'కేరళ' అనే కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో మలయాళ స్థానిక ఉచ్చారణకు అనుగుణంగా అధికారిక పేరును మార్చాలని కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం కోరింది. ఈ ప్రతిపాదనకు కేంద్ర మంత్రివర్గం 2026 ఫిబ్రవరిలో ఆమోదం తెలిపింది. అనంతరం రాజ్యాంగంలోని ఆర్టికల్-3 ప్రకారం అవసరమైన పక్రియను పూర్తి చేస్తూ పేరు మార్పు బిల్లును పార్లమెంట్ ముందుకు తీసుకువచ్చారు. రెండు సభల్లోనూ బిల్లు ఆమోదం పొందడంతో, తదుపరి రాజ్యాంగపరమైన పక్రియ పూర్తయిన తర్వాత రాష్ట్రం అధికారిక పేరు 'కేరళం'గా మారనుంది. ఇందుకోసం రాజ్యాంగంలోని మొదటి షెడ్యూల్‌లో రాష్ట్రం పేరును సవరించాల్సి ఉంటుంది.

## మహిళా సంఘాలకు మిల్లింగ్‌లో అవకాశం

మొదటిపేజీ తరువాయి

మహిళా సంఘాల సాధికారతకు సీఎం నిర్ణయం మరో ముందడుగని ప్రశంసించారు. బుధవారం సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. మహిళా సంఘాలకు మిల్లింగ్‌లో అవకాశం కల్పించినందుకు మహిళల తరుపున మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం నిల్వ కేంద్రాల ఏర్పాటుతో మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు పెరుగుతాయని వెల్లడించారు. మిల్లింగ్, ధాన్యం నిల్వ రంగాల్లో మహిళా సంఘాలకు కొత్త అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. మహిళా సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సీఎం నిర్ణయంతో గ్రామీణ మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు మరింత పెరుగుతాయని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

## రేవంత్ సోదరుల భూకుంభకోణం నిజం

మొదటిపేజీ తరువాయి

అనుముల సోదరుల్లో ఒకరైతే చాలు.. ఎటువంటి ప్రశ్నలు లేకుండా వందల కోట్లు విలువైన భూములు దక్కించుకోవచ్చంటూ సెటైర్ విసిరారు. 'సున్నా పెట్టుబడితో టెస్సరాక్ట్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్ అనే డిఫెన్స్ కంపెనీ పెట్టి, రాత్రికి రాత్రే కనీసం రూ.200 కోట్ల లాభం ఆర్జించినందుకు 'ఇన్నోవేటర్ ఆఫ్ ది సెంచరీ'గా అనుముల కొండల్ రెడ్డిని ప్రకటించాల్సిందే. శ్రీధర్ బాబు, రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని లక్షలాది మంది నిరుద్యోగ యువతకు కూడా ఈ అద్భుతమైన 'బిజినెస్ మోడల్' ఏంటో నేర్పించండి. వందల కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని ఇంత చౌకగా ఎలా పొందాలో శిక్షణ ఇవ్వండి. ఈ మ్యాజిక్ ట్రిక్ కేవలం అనుముల కుటుంబానికే ఎందుకు పరిమితం కావాలి? తెలంగాణ యువత మొత్తానికి ఈ 'అనుముల హబ్' అవకాశాన్ని కల్పించండి' అంటూ ఎక్స్‌లో కేటీఆర్ సెటైరికల్ కామెంట్స్ చేశారు.

## మహారాష్ట్ర సిఎస్‌తో సంజయ్ జాజు భేటీ

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, 'రైజింగ్ తెలంగాణ 2047' లక్ష్యాలు తదితర అంశాలను ఆయన ఎస్‌బీఐ సీఎండీకి వివరించారు. తెలంగాణ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి, పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడుల ఆకర్షణ, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం చేపడుతున్న చర్యలను సంజయ్ జాజు వివరించారు.

## ప్రతిభావంతులైన మైనారిటీ విద్యార్థులకు సన్మానం

**- సిఎం చేతుల మీదుగా పురస్కారాలు అందచేత: మంత్రి**

ప్రతిభావంతులైన మైనారిటీ విద్యార్థులను 13వ తేదీ గురువారం నాడు సన్మానిస్తామని తెలంగాణ మంత్రి అజహరుద్దీన్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఏర్పాట్లపై మంత్రి అజహరుద్దీన్ బుధవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-1, గ్రూప్-2లో ప్రతిభ చూపిన మైనారిటీ విద్యార్థులను సన్మానిస్తామని చెప్పు కొచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానిస్తామని మంత్రి వెల్లడించారు. అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. అగ్నిమాపక భద్రత, పౌర సదుపాయాలు, లాజిస్టిక్స్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించామని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. మైనారిటీ విద్యార్థుల విద్యా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. విద్యార్థుల విజయాలు మరింత మంది యువతకు స్ఫూర్తిగా నిలవాలని మంత్రి అజహరుద్దీన్ పేర్కొన్నారు.

## నిడదవోలులో సిపిఐ పాదయాత్ర

'మార్పు కావాలి- మార్పు రావాలి' నినాదంతో సీపీఐ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా పాదయాత్ర చేపట్టారు. ఇందులో భాగంగా బుధవారం నిడదవోలు పట్టణంలో సీపీఐ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రేఖా భాస్కరరావు మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమయ్యాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీకేజీతో విద్యార్థులు ఆత్మహత్యలకు

పాల్పడ్డారని, ధరలు విపరీతంగా పెరిగాయాన్నారు. రైతులు గిట్టుబాటు ధర లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థి, యువజన, కార్మిక, మహిళా, రైతాంగ సమస్యలపై సీపీఐ ఈ నెల 17 నుంచి 25 వరకు పోరుబాట పట్టనుందని తెలిపారు. ఈ పాదయాత్రలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాముదూరి నాగేంద్రవరప్రసాద్, సీపీఐ నాయకులు గన్నాబత్తుల సత్యనారాయణ, మెయిలీ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మన వారసత్వంతో ఏనుగులు భాగస్వామ్యం

**- ప్రపంచ ఏనుగుల దినోత్సవం సదర్భంగా పవన్ పోస్ట్**

ఏనుగుల సంరక్షణకు కట్టుబడి ఉన్నామని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రపంచ ఏనుగుల దినోత్సవం సందర్భంగా సోషల్ మీడియా ఎక్స్ వేదికగా పవన్ స్పందిస్తూ.. ఏనుగుల ఆవాసాలు, కారిడార్ల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు చెప్పారు. ఏనుగు కేవలం అడవిలో జీవి మాత్రమే కాదని, పర్యావరణ సమతులత్యకు ప్రతీక అన్నారు. భారతదేశ వారసత్వం లో ఏనుగులు అంతర్భాగమని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కుంకీ ఏనుగులు, హనుమాన్ చొరవతో వన్యప్రాణుల రక్షణ రక్షణను మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని పవన్ వెల్లడించారు. శిక్షణ పొందిన సిబ్బంది, రెస్క్యూ మౌలిక వసతులు, సాంకేతికతతో వేగవంతంగా స్పందించే వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సురక్షిత సమాజాలు, రక్షిత అడవులు, ఏనుగులకు సురక్షిత ఆవాసాలే లక్ష్యమని స్పష్టం చేశారు.

# పర్సనల్ లా కంటే క్రిమినల్ చట్టాలే అత్యున్నతం

# హలాలా ఒక అత్యాచారం .. అలహాబాద్ హైకోర్టు

**బోయిని సత్యనారాయణ,అడ్వకేట్**

ఉత్తరప్రదేశ్ అమ్రోహా కు చెందిన ఒక ముస్లిం మహిళను పదేపదే ట్రిపుల్ తలాక్ మరియు నికాహ్ హలాలా పేరుతో లైంగికంగా వేధించిన కేసులో, వ్యక్తిగత చట్టాలు లేదా మతపరమైన ఆచారాలు క్రిమినల్ నేరాల నుండి రక్షణ కల్పించలేవని ... వ్యక్తిగత చట్టాల కంటే క్రిమినల్ చట్టమే అత్యున్నతమైనదని అలహాబాద్ హైకోర్టు తీర్పు ఇచ్చింది.

**జస్టిస్ జె.జె. మునీర్ మరియు జస్టిస్ తరుణ్ సక్సేనాలతో కూడిన ధర్మాసనం ఈ కేసులో నిందితులపై నమోదైన ఎఫ్ఐఆర్ (FIR) ను రద్దు చేయడానికి నిరాకరిస్తూ కీలక వ్యాఖ్యలు చేసింది.**

### కేసుకు సంబంధించిన పూర్తి నేపథ్యం

బాధితురాలు(పేరు ఇవ్వలేదు) దాఖలు చేసిన ఎఫ్ఐఆర్ (FIR) ప్రకారం ఈ కేసు సుమారు పదేళ్ల కాలం నాటి క్రూరమైన లైంగిక అత్యాచారం వివరాలు.

### మైనర్‌గా ఉన్నప్పుడే వివాహం

బాధితురాలికి 2015 ఏప్రిల్ లో కేవలం 15 సంవత్సరాల వయస్సు (మైనర్) ఉన్నప్పుడు నిందితుడు తయ్యబ్‌తో వివాహం జరిగింది.

### మొదటి ట్రిపుల్ తలాక్ మరియు హలాలా

పెళ్లయిన కొన్ని నెలలకే, అంటే 2016 జనవరిలో భర్త ఆమెకు ఇన్‌స్టంట్ 'ట్రిపుల్ తలాక్' చెప్పి విడాకులు ఇచ్చాడు.

ఆ తర్వాత మళ్లీ తనను పెళ్లి చేసుకోవాలంటే 'నికాహ్ హలాలా' చేయాలని ఒత్తిడి తెచ్చారు. దీనికోసం ఆమె మైనర్‌గా ఉన్నప్పుడే ఒక మౌలానా/మరో వ్యక్తితో బలవంతంగా పెళ్లి జరిపించి లైంగిక దాడికి (అత్యాచారానికి) గురిచేశారు. అనంతరం మొదటి భర్త ఆమెను మళ్లీ పెళ్లాడాడు.

**రెండవసారి 'డబుల్ హలాలా' వేధింపులు**

2025లో ఆమె మేజర్ అయిన తర్వాత, భర్త మరోసారి ఆమెకు తలాక్ చెప్పాడు. ఈసారి తిరిగి భర్తను చేరడానికి ఆమెను 'డబుల్ హలాలా' పేరుతో భర్త బంధువులు మరియు ఇతర పురుషులతో బలవంతపు శారీరక సంబంధాలు పెట్టుకోవాలని, గ్యాంగ్‌రేప్‌కు గురిచేశారని బాధితురాలు ఆరోపించింది.

**పోలీస్ కేసు నమోదు**

పదేళ్లపాటు సాగిన ఈ నరకంపై విసిగిపోయిన బాధితురాలు డిసెంబర్ 9, 2025 న అమ్రోహా జిల్లా పోలీస్ స్టేషన్‌లో భర్త, మౌలానా మరియు బంధువులతో కలిపి మొత్తం 9 మందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయించింది.

### నమోదైన కేసు సెక్షన్లు

గ్యాంగ్‌రేప్, అత్యాచారం, భర్త మరియు బంధువుల క్రూరత్వం వంటి BNS సెక్షన్ 70(2),64,85 తో పాటు పాత IPC సెక్షన్ 498ఏ కి సమానమైన సెక్షన్లు పెట్టారు.

**POCSO యాక్ట్**

2016లో మొదటిసారి హలాలా జరిగినప్పుడు బాధితురాలు మైనర్ (15 ఏళ్లు) కావడంతో ఈ చట్టాన్ని చేర్చారు.

ముస్లిం మహిళల వివాహ హక్కుల రక్షణ చట్టం, 2019
ఇన్‌స్టంట్ ట్రిపుల్ తలాక్ చెప్పినందుకు ఈ చట్టాన్ని వర్తింపజేశారు.

### నిందితుల వాదన – కోర్టు తిరస్కరణ

తమపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయాలని భర్త తయ్యబ్ మరియు ఇతరులు హైకోర్టును ఆశ్రయించారు.ముస్లిం వ్యక్తిగత చట్టాల (Personal Laws) ప్రకారం నికాహ్ హలాలా అనేది మతపరమైన ఆచారమని, దీనిని నేరంగా పరిగణించలేమని వారు వాదించారు.

కానీ, ఈ వాదనను అలహాబాద్ హైకోర్టు పూర్తిగా త్రోసిపుచ్చింది.

- **మైనర్ బాలికపై లైంగిక దాడి జరిగినప్పుడు వ్యక్తిగత చట్టాల కంటే పోక్సో (POCSO) మరియు క్రిమినల్ చట్టాలే అత్యున్నతమైనవని,**




**మతం పేరిట జరిగే నేరాలకు ఎలాంటి మినహాయింపు ఉండదని స్పష్టం చేస్తూ అలహాబాద్ హైకోర్టు 2026, జూలై 1వ తేదీన తీర్పు ఇచ్చింది.**

### కేసు నంబరు మరియు ప్రాథమిక వివరాలు

తయ్యబ్ వర్సెస్ స్టేట్ ఆఫ్ యు.పి. మరియు ఇతరులు.
Tayyab v. State of U.P. and Others••

**ప్రధాన కేసు నంబరు** క్రిమినల్ మిస్లేనియస్ రిట్ పిటిషన్ నంబర్: 8465 / 2026

ప్రధాన పిటిషన్ తో పాటు 2789/2026, 3132/2026, మరియు 6019/2026 నంబర్ల గల రిట్ పిటిషన్లను కూడా కోర్టు విచారించింది.
ఈ కేసులో అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన 41 పేజీల సుదీర్ఘ తీర్పులో పేర్కొన్న మరికొన్ని ముఖ్యాంశాలు మరియు కోర్టు చేసిన తీవ్ర వ్యాఖ్యల వివరాలు.

### మైనర్లపై నేరాల విషయంలో 'పర్సనల్ లా' వర్తించదు

బాధితురాలికి 2015లో పెళ్లయినప్పుడు మరియు 2016లో మొదటిసారి హలాలా జరిగినప్పుడు ఆమె వయస్సు 15 సంవత్సరాలు మాత్రమే (మైనర్).

- **ముస్లిం పర్సనల్ లా ప్రకారం రజస్వల అయిన బాలికకు వివాహం చేయవచ్చనే వాదనను కోర్టు తిరస్కరించింది.**
- **మైనర్ బాలికలతో శారీరక సంబంధం పెట్టుకోవడం పోక్సో (POCSO) చట్టం ప్రకారం తీవ్రమైన నేరమని, ఇక్కడ ఎలాంటి మతపరమైన వ్యక్తిగత చట్టాలు నిందితులను రక్షించలేవని కోర్టు స్పష్టం చేసింది.**

**రాజ్యాంగ హక్కుల పరిరక్షణ**

- **భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ మరియు ఆర్టికల్ 14 ప్రకారం సమానత్వ హక్కు ప్రతి పౌరుడికి వర్తిస్తాయని కోర్టు గుర్తు చేసింది.మతం లేదా ఆచారాల పేరుతో మహిళల ప్రాథమిక హక్కులను, వారి గౌరవాన్ని కాలరాయడానికి ఎవరికీ హక్కు లేదని ధర్మాసనం పేర్కొంది.**

నికాహ్ హలాలా' పై కోర్టు కీలక వ్యాఖ్యలు

- **నికాహ్ తలాక్ హలాలా అనేది మహిళలను కేవలం ఒక వస్తువులా చూసేలా చేస్తోందని, ఇది వారి మానసిక, శారీరక స్థితిని తీవ్రంగా దెబ్బతీస్తుందని కోర్టు ఆవేదన వ్యక్తం చేసింది.ఆధునిక సమాజంలో ఇలాంటి పద్ధతుల ద్వారా మహిళలపై జరిగే లైంగిక దోపిడీని చట్టం ఎంతమాత్రం సహించబోదని స్పష్టం చేసింది.**

### పోలీసులకు హైకోర్టు ఆదేశాలు

- **నిందితులపై ఉన్న ఎఫ్ఐఆర్‌ను రద్దు చేయకపోవడమే కాకుండా, ఈ కేసులో నిష్పక్షపాతంగా, సమగ్రంగా పూర్తిస్థాయి దర్యాప్తును వేగంగా పూర్తి చేయాలని అమ్రోహా పోలీసులను కోర్టు ఆదేశించింది.బాధితురాలికి మరియు ఆమె కుటుంబానికి తగిన రక్షణ కల్పించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వంపై ఉందని కోర్టు అభిప్రాయపడింది.**

### మతం వ్యక్తిగతం..చట్టం సార్వజనీకం

భారతదేశంలో ట్రిపుల్ తలాక్ అనే తక్షణ విడాకుల పద్ధతిని 2019 జూలై 30న పార్లమెంటు చట్టం ద్వారా పూర్తిగా రద్దు చేసి, చట్టవిరుద్ధంగా ప్రకటించారు.

22 ఆగస్టు 2017 రోజున భారత సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మక తీర్పులో ట్రిపుల్ తలాక్ ఆచారం రాజ్యాంగ విరుద్ధమని స్పష్టం చేసింది.
30 జూలై 2019: పార్లమెంటులో 'ముస్లిం మహిళల (వివాహ హక్కుల సంరక్షణ) బిల్లు-2019' ఆమోదం పొందింది.

1 ఆగస్టు 2019: ఈ చట్టం దేశవ్యాప్తంగా అధికారికంగా అమలులోకి వచ్చింది (ఇది 19 సెప్టెంబర్ 2018 నుండి పాత తేదీతో వర్తించేలా అమలు చేశారు.

### ట్రిపుల్ తలాక్ శిక్షార్హమైన నేరం

నోటి ద్వారా, రాతపూర్వకంగా లేదా ఎలక్ట్రానిక్ రూపంలో (ఈమెయిల్, వాట్సాప్ వంటివి) ఒకేసారి మూడు సార్లు తలాక్ చెప్పడం చట్టప్రకారం నేరం.

**జైలు శిక్ష**

ఈ చట్టాన్ని ఉల్లంఘించి భార్యకు ట్రిపుల్ తలాక్ చెప్పే భర్తకు గరిష్టంగా 3 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు జరిమానా విధిస్తారు.

**మహిళల రక్షణ**

బాధితురాలైన ముస్లిం మహిళ తన నివారణ భృతి (మెయింటెనెన్స్) కొరకు మరియు తన మైనర్ పిల్లల సంరక్షణ బాధ్యత (కస్టడీ) కొరకు కోర్టును ఆశ్రయించవచ్చు.

# మద్యం మత్తులో భార్య దారుణంగా హత్య

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



ఘట్‌కేసర్‌లోని ద్వారకానగర్‌లో మంగళవారం అర్ధరాత్రి మద్యం మత్తులో ఉన్న భర్త కట్రావత్ రాజు, అనుమానంతో తన భార్య మాధవి(37)ని నిద్రలోనే సిమెంట్ ఇటుకతో ఛాతిపై కొట్టి హత్య చేశాడు. 18 ఏళ్ల క్రితం వివాహం చేసుకున్న వీరికి ముగ్గురు పిల్లలున్నారు. గత మూడేళ్లుగా మద్యానికి బానిసైన రాజు, అనుమానంతో భార్యను తరచూ వేధించేవాడని పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదైంది.

# చిరుత దాడిలో మృతి చెందిన లేగదూడకు రూ.25 వేల పరిహారం

వేములవాడ మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు హన్మక్కపల్లికి చెందిన రైతు రోమాల భూమయ్య లేగదూడను చిరుతపులి దాడి చేసి చంపిన ఘటనకు సంబంధించి ప్రభుత్వం మంజూరు చేసిన రూ.25 వేల నష్టపరిహారాన్ని బుధవారం మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అందజేశారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో అటవీ శాఖ సెక్షన్ అధికారి మహమ్మద్ జలీల్‌తో కలిసి పరిహార చెక్కును అందించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అటవీ శాఖతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కౌన్సిలర్ కొక్కుల బాలకృష్ణ, కో ఆప్షన్ సభ్యులు ఫీర్ మహమ్మద్, చేకుర్తి రమేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఉచిత వైద్య సేవలు ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి

రైతుల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రైతులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వైద్య సేవలు, ఆరోగ్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా ప్యాక్స్ చైర్మన్ ఏనుగు తిరుపతిరెడ్డి మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యాన్ని, సిబ్బందిని అభినందించారు. రైతుల కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ పవన్ కుమార్, ఉపాధ్యక్షుడు కాంతారావు, డైరెక్టర్లు దొంతగొని రాజయ్య, అమృత, మాజీ డైరెక్టర్ గుడిసె సదానందం, సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో వనమహోత్సవంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**కరపత్రం ప్రతినిది**
**ధర్మసాగర్, ఆగస్టు 12**

ధర్మసాగర్ మండలం క్యాతంపల్లి గ్రామ పరిధిలోని శ్రీ నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించిన వనమహోత్సవ కార్యక్రమంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొని మొక్కలు నాటారు.
ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకున్న ఎమ్మెల్యేకు ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశంలోనే ప్రత్యేకత కలిగిన ఈ ఆలయంలో 86 రకాల సర్పదోషాలకు నివారణ పూజలు నిర్వహించడం విశేషమన్నారు. ఇలాంటి మహిమాన్వితమైన ఆలయంలో వనమహోత్సవంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు.



ఆలయ అభివృద్ధికి సంబంధించి ప్రధాన అర్చకులు, స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలను పరిశీలించి, దేవస్థానాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కేశవనగర్ నుంచి శ్రీ నవనాగ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయం మీదుగా పెద్దపెండ్యాల వరకు రహదారి మంజూరుకు చర్యలు తీసుకుంటానని ప్రకటించారు.



స్వామివారి ఆశీస్సులతో సమృద్ధిగా వర్షాలు కురిసి, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.
ఈ కార్యక్రమంలో చిల్పూర్ ఆలయ కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, తహసీల్దార్, ఎంపీడీవో, వివిధ గ్రామాల సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు, ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ఉచిత కోచింగ్‌కు సువర్ణావకాశం

- టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ
- ఆగస్టు 20 నుంచి 66 రోజుల ప్రత్యేక కోచింగ్
- గ్రౌండ్, రాత పరీక్షలకు నిపుణుల శిక్షణ – ఉచిత స్టడీ మెటీరియల్
- గ్రేటర్ వరంగల్ 66 డివిజన్ల విద్యార్థినీ, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి: లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు

**కరపత్రం ప్రతినిది హనుమకొండ, ఆగస్టు 12**




టీఆర్ఎస్ పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితమ్మ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధనలో తోడ్పాటుగా కానిస్టేబుల్ ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్నట్లు టీఆర్ఎస్ గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు లయన్ డాక్టర్ నడిపెల్లి వెంకటేశ్వర్ రావు తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66 డివిజన్లతో పాటు వరంగల్ నియోజకవర్గానికి చెందిన విద్యార్థినీ, విద్యార్థులు మాత్రమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పోలీసు శాఖలో ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతో సిద్ధమవుతున్న అభ్యర్థులకు శారీరక దారుఢ్య పరీక్షలు, రాత పరీక్షల్లో మెరుగైన ప్రతిభ కనబరిచేలా నిపుణుల పర్యవేక్షణలో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ఆగస్టు 20, 2026 నుంచి తరగతులు ప్రారంభమవుతాయని, 66 రోజుల పాటు కోచింగ్ కొనసాగుతుందని తెలిపారు. అభ్యర్థులకు గ్రౌండ్ ట్రైనింగ్, రాత పరీక్ష కోచింగ్‌తో పాటు ఉచిత స్టడీ మెటీరియల్ అందించనున్నట్లు వెల్లడించారు. మహిళా అభ్యర్థుల సౌకర్యార్థం బాలురు, బాలికలకు ప్రత్యేక బ్యాచ్‌లు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉద్యోగం కోసం కృషి చేస్తున్న యువత ఈ అవకాశాన్ని వినియోగించుకుని ప్రభుత్వ సేవలో చేరాలని వెంకటేశ్వర్ రావు పిలుపునిచ్చారు. ఆసక్తి గల అభ్యర్థులు హనుమకొండలోని కొత్త బస్టాండ్ దగ్గర, బాలసముద్రం రోడ్డులో ఉన్న పాత్‌ఫైండర్ ఎంట్రన్స్ కాలేజీలో సంప్రదించి వెంటనే నమోదు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 9052178179 నంబర్‌ను సంప్రదించాలని టిఆర్ఎస్ వరంగల్ గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్ రావు తెలిపారు.

# బీసీల రాజ్యాధికారం కోసం రాజకీయాలకు అతీతంగా బీసీలంతా ఏకం కావాలి: తాటిపాముల వెంకట్రాములు

- గ్రామ స్థాయి నుంచి బీసీ భావజాలాన్ని విస్తరించాలని పిలుపు
- బీసీ హక్కుల సాధన సమితి నూతన మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**కరపత్రం ప్రతినిధి రాయపర్తి, ఆగస్టు 12**

రాష్ట్రంలో బీసీల రాజ్యాధికారం సాధించాలంటే బీసీలంతా రాజకీయాలకు అతీతంగా ఏకమై ఉద్యమించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు తాటిపాముల వెంకట్రాములు పిలుపునిచ్చారు. బుధవారం రాయపర్తి మండల కేంద్రంలోని అంగడి సెంటర్‌లో మచ్చా కుమారస్వామి అధ్యక్షతన నిర్వహించిన బీసీ హక్కుల సాధన సమితి మండల మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సమాజంలో అధిక



శాతం జనాభా ఉన్న బీసీలు రాజకీయంగా కులాల వారీగా విడిపోయి ఉండటం వల్లనే అగ్రవర్ణాలు అధికారంలోకి వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అగ్రవర్ణాలకు అనుకూలంగా విధానాలు రూపొందిస్తూ, బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు న్యాయం చేయడంలో విఫలమవుతున్నారని విమర్శించారు.
ప్రజలకు ఉచిత పథకాల పేరుతో మభ్యపెట్టి, విద్య, వైద్యం, ఉపాధి వంటి ప్రాథమిక హక్కులను బలహీన వర్గాలకు దూరం చేస్తున్నారని అన్నారు. ప్రైవేటీకరణ విధానాల వల్ల ప్రభుత్వ విద్య, వైద్య వ్యవస్థలు బలహీనపడటంతో బీసీలు తీవ్రంగా నష్టపోతున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు.
బీసీల జీవితాల్లో నిజమైన మార్పు రావాలంటే సహజ మిత్రులైన ఎస్సీ, ఎస్టీ వర్గాలతో కలిసి రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ముందుకు సాగాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ.. రాయపర్తి మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో గ్రామ కమిటీలను ఏర్పాటు చేసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని సూచించారు. బీసీ భావజాలాన్ని గ్రామ స్థాయికి తీసుకెళ్లాలని, నూతనంగా ఎన్నికైన మండల కమిటీ నిర్మాణాత్మకంగా పనిచేస్తూ అగ్రవర్ణాలు సృష్టించే విభేదాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమావేశానికి మండలంలోని 15 గ్రామాల నుంచి సుమారు 80 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

**నూతన మండల కమిటీ ఎన్నిక**

సమావేశంలో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.
గౌరవ అధ్యక్షుడు: గజవెల్లి ప్రసాద్
వర్కింగ్ ప్రెసిడెంట్: పుల్ల ఎల్లగౌడ్
అధ్యక్షుడు: రావుల అనిల్ కుమార్
ప్రధాన కార్యదర్శి: మచ్చా కుమారస్వామి
డిప్యూటీ జనరల్ సెక్రటరీలు: బొట్ల శ్రీనివాస్, జంగిలి నరేష్
కార్యదర్శులు: చిట్యాల వెంకటేశ్వర్లు, మెరుగు రమేష్, మెరుగు రంజిత్, పులి సోమన్న, గాజు యాకయ్య, మోకాటి భిక్షపతి, ఆవునూరు ఎల్లయ్య
కోశాధికారి: పాము మనోహర్
ఉపాధ్యక్షులు: నలమాస సారయ్య, గొల్లపల్లి సదాశివ, దొంతరబోయిన సోమయ్య, మాచర్ల సోమనారాయణ, పెద్దోజు వీరబ్రహ్మం, నందనబోయిన యాకయ్య, కుక్కల భాస్కర్, దేశబోయిన ఉపేందర్, తాళ్లపల్లి రాజు
సభ్యులు: రాచకొండ సోమయ్య, గజవెల్లి నరసింహారావు, గద్దం ఏకాంబరం, కంచర్ల భిక్షపతి, బైకాని గణేష్, శాస్త్రబోయిన యాకయ్య, గజవెల్లి భిక్షపతి
అడ్వైజరీ కమిటీ సభ్యులు: ఎనగందుల శ్యాంసుందర్, వడ్లకొండ రవిగౌడ్. నూతన కమిటీ బీసీల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధన లక్ష్యాల దిశగా ఐక్యంగా పనిచేయాలని సమావేశం తీర్మానించింది.

## హెచ్ఐవీపై విస్తృత అవగాహన కల్పించాలి



- కలెక్టర్ సత్యశారద

**కరపత్రం ప్రతినిధి వరంగల్,ఆగస్టు 12**

హెచ్ఐవీ-ఎయిడ్స్ నివారణ,నియంత్రణపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద సూచించారు.జిల్లాలో రెండు నెలల ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్‌ను బుధవారం ఎంజీఎం ఆస్పత్రి అకాడమిక్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఐవీ వ్యాప్తి మార్గాలు,నివారణ పద్ధతులు,ముందస్తు పరీక్షలు,చికిత్స,కౌన్సెలింగ్ సేవలపై ప్రజలకు స్పష్టమైన అవగాహన కల్పించాలన్నారు.ఆగస్టు 12 నుంచి అక్టోబర్ 12 వరకు డీఏపీసీయూ ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.క్యాంపెయిన్‌లో భాగంగా 200 గ్రామాలు,200 పాఠశాలలు,50 కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఎంపిక చేసిన ప్రాంతాల్లో 4 వేల ఇళ్లలో ఇంటింటి ప్రచారం,ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రత్యేక అవగాహన శిబిరాలు,100 బైక్‌లతో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.అలాగే బ్రేక్ ఫ్రీ యాప్ ద్వారా డిజిటల్ రిస్క్ అసెస్‌మెంట్,హెచ్ఐవీ పరీక్షలు,కౌన్సెలింగ్ సేవలపై ప్రజలకు అవగాహన కల్పించనున్నారు.కార్యక్రమంలో భాగంగా హెచ్ఐవీ ప్రభావిత పిల్లలకు కలెక్టర్ పోషణ కిట్లు పంపిణీ చేశారు.అనంతరం హెచ్ఐవీ/ఎయిడ్స్ నివారణ,నియంత్రణకు ప్రతి ఒక్కరూ కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డా.బి.రాజారెడ్డి,ఎంజీఎం సూపరింటెండెంట్ డా.రామ్‌కుమార్‌రెడ్డి,వైద్యాధికారులు,డీఏపీసీయూ సిబ్బంది,ఎన్‌జీవో ప్రతినిధులు,ఆశా కార్యకర్తలు,నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో డిజిటల్ మౌలిక వసతుల విస్తరణ పై పార్లమెంట్ లో ప్రశ్నించిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య

- గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు 4జీ, 5జీ విస్తరణపై కేంద్రాన్ని నిలదీశారు
- 217 గ్రామాలకు మొబైల్ సేవలు.. 216 గ్రామాలకు 4జీ.. 47 గ్రామాల్లో 5జీ అందుబాటులో ఉన్నట్లు కేంద్రం వెల్లడి
- మిగిలిన గ్రామాలకు కూడా నాణ్యమైన డిజిటల్ కనెక్టివిటీ కల్పించాలని ఎంపీ డిమాండ్

**కరపత్రం ప్రతినిధి న్యూఢిల్లీ, ఆగస్టు 12**

వరంగల్ జిల్లాలో గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు డిజిటల్ మౌలిక వసతుల విస్తరణ, 4జీ, 5జీ మొబైల్ సేవల అందుబాటు, నెట్‌వర్క్ బ్లాక్‌స్పాట్ల తొలగింపు, కొత్త మొబైల్ టవర్ల ఏర్పాటు వంటి కీలక అంశాలను వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య లోక్‌సభలో ప్రస్తావించారు. జిల్లాలో గత మూడేళ్లలో మొబైల్ కనెక్టివిటీ విస్తరణ పురోగతి, కేంద్ర ప్రభుత్వ పథకాల కింద ఏర్పాటు చేసిన మొబైల్ టవర్ల వివరాలు, నెట్‌వర్క్ సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.
ఈ ప్రశ్నకు కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డా.



పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా జూన్--2026 గణాంకాల ప్రకారం వరంగల్ జిల్లాలో మొత్తం 218 గ్రామాలు ఉండగా, వాటిలో 217 గ్రామాలకు మొబైల్ కనెక్టివిటీ, 216 గ్రామాలకు 4జీ సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అలాగే 47 గ్రామాల్లో 5జీ సేవలు ఇప్పటికే ప్రారంభమైనట్లు వెల్లడించారు.
ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ, డిజిటల్ యుగంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన మొబైల్, ఇంటర్నెట్ కనెక్టివిటీ అందించడం ప్రభుత్వాల ప్రాధాన్య బాధ్యత అని అన్నారు. ముఖ్యంగా మారుమూల, గిరిజన ప్రాంతాల్లో ఒక్క గ్రామం కూడా నెట్‌వర్క్ సౌకర్యానికి దూరంగా ఉండకూడదని, 4జీతో పాటు 5జీ సేవలను వేగంగా విస్తరించాలని కేంద్రాన్ని కోరినట్లు తెలిపారు.
విద్య, వైద్యం, ఉపాధి, ఈ-గవర్నెన్స్, డిజిటల్ చెల్లింపులు, అత్యవసర సేవలు వంటి ప్రతి రంగం నాణ్యమైన డిజిటల్ కనెక్టివిటీపై ఆధారపడి ఉందని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా లభిస్తున్న నిధులను సమర్థవంతంగా వినియోగించి వరంగల్ జిల్లాలో మిగిలిన నెట్‌వర్క్ లోటుపాట్లను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని కోరారు. ప్రజలకు అత్యాధునిక డిజిటల్ మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడం, గ్రామీణ--పట్టణ డిజిటల్ అంతరాన్ని తగ్గించడం తన ప్రధాన లక్ష్యమని ఎంపీ డా. కడియం కావ్య స్పష్టం చేశారు.

## ఎంజీఎంలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలి కలెక్టర్ సత్యశారద



**కరపత్రం ప్రతినిధి వరంగల్,ఆగస్టు 12**

ఎంజీఎం ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.సత్యశారద అధికారులను ఆదేశించారు.బుధవారం ఆమె ఎంజీఎం ఆస్పత్రిని సందర్శించి కంప్లైంట్ బాక్స్‌ను పరిశీలించారు.అనంతరం వివిధ వార్డుల్లో పర్యటించిన కలెక్టర్ రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు,ఎదురవుతున్న సమస్యలపై ఆరా తీశారు.రోగుల నుంచి వచ్చిన అభిప్రాయాలను తెలుసుకుని,సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఎంజీఎం డైట్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని రోగులకు అందించే ఆహారం,డైట్ సెంటర్ పరిసరాల్లో పరిశుభ్రత,పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు.పారిశుధ్య సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట ఎంజీఎం సూపరింటెండెంట్ డా.రామ్‌కుమార్,డా.అశ్విన్ తదితరులు ఉన్నారు.

## సహకార రంగ బలోపేతానికి ఎన్సీడీసీ సవరణ బిల్లు దోహదపడాలి: రాజ్యసభలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

- బీఆర్ఎస్ తరపున బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించిన ఎంపీ
- కేసీఆర్ పాలనలో సహకార రంగానికి విశేష ప్రాధాన్యత ఇచ్చామని వెల్లడి
- రైతులు, చేనేత, మత్స్య, పాడి రంగాల అభివృద్ధికి మరింత తోడ్పాటు అందించాలని కేంద్రానికి సూచన

**కరపత్రం ప్రతినిధి న్యూఢిల్లీ, ఆగస్టు 12**

సహకార ఉద్యమం దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుందని, ఆ రంగాన్ని మరింత బలోపేతం చేసేలా నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (ఎన్సీడీసీ) సవరణ బిల్లు--2026 అమలు కావాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. రాజ్యసభ లో బుధవారం ఎన్సీడీసీ సవరణ బిల్లుపై జరిగిన చర్చలో పాల్గొన్న ఆయన, బీఆర్ఎస్ తరపున ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.
తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు (కేసీఆర్) ఆదేశాల మేరకు బిల్లుకు మద్దతు తెలుపుతున్నామని పేర్కొన్న రవిచంద్ర, సహకార వ్యవస్థ కేవలం ఒక సంస్థాగత నిర్మాణం మాత్రమే కాదని, అది ఆర్థిక సమ్మిళితం, సమాన సంపద సృష్టి, గ్రామీణ వ్యాపారాభివృద్ధి, ఉపాధి కల్పనకు అత్యంత కీలకమైన వేదిక అని స్పష్టం చేశారు.
తెలంగాణలో కేసీఆర్ పదేళ్ల పాలనలో సహకార రంగానికి విశేష ప్రాధాన్యత కల్పించామని ఆయన గుర్తు చేశారు. రైతులు, పాడి రైతులు, చేనేత కార్మికులు, మత్స్యకారులు,




మహిళా స్వయం సహాయక సంఘాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ప్రభుత్వ ప్రోత్సాహంతో గణనీయంగా లబ్ధి పొందాయని తెలిపారు.
సహకార సంఘాల ద్వారా రైతులకు అందుబాటులో రుణాలు, సామూహిక మార్కెటింగ్, ఉత్పత్తులకు విలువ జోడింపు, ప్రమాదాలను సమష్టిగా ఎదుర్కొనే అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ముఖ్యంగా గ్రామీణ యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణలో సహకార రంగం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.
తెలంగాణలోని 33 జిల్లాల్లో సుమారు 900 సహకార సంఘాల ద్వారా రైతులు, గ్రామీణ ప్రజలకు రుణాలు, ఆర్థిక సహాయం అందిస్తున్న విషయాన్ని సభ దృష్టికి తీసుకువచ్చిన రవిచంద్ర, వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమ, మత్స్య, చేనేత రంగాలకు మరింత ప్రోత్సాహం అందించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
చేనేత కార్మికులకు భూమి, ఆధునిక పరికరాలు, ఉత్పత్తి కేంద్రాలు, మార్కెటింగ్ అవకాశాలు, ప్రభుత్వ ఆర్డర్లు కల్పించడం ద్వారా వారి జీవనోపాధిని బలోపేతం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అలాగే మత్స్యకారులకు అవసరమైన వనరులు, పాడి రైతులకు ప్రోత్సాహక చర్యలు అందించడం ద్వారా గ్రామీణ కుటుంబాల ఆదాయాన్ని పెంచవచ్చని సూచించారు.
గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలతో పాటు స్వయం ఉపాధి కోసం ఆర్థిక సహాయం, తక్కువ వడ్డీ రుణాలు అందించాలని కోరిన ఆయన, రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కోసం వ్యవసాయంతో పాటు పాడి, మత్స్య, ఇతర అనుబంధ రంగాలను సమగ్రంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో వ్యవసాయ, పాడి ఉత్పత్తులకు ఉన్న డిమాండ్, మార్కెట్ ధరలు, విక్రయ అవకాశాలపై రైతులకు సమగ్ర సమాచారాన్ని అందించాలని కేంద్రానికి సూచించారు. బ్యాంకింగ్ వ్యవస్థతో పాటు ప్రాథమిక సహకార సంఘాలను మరింత సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా రైతులకు రుణాలు, మార్కెట్ సదుపాయాలు, సాంకేతిక సహాయం మరింత విస్తృతంగా అందించవచ్చని అభిప్రాయపడ్డారు.
రైతులు, కార్మికులు, గ్రామీణ ప్రజలు, సహకార సంస్థలు సమష్టిగా పనిచేస్తే దేశ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని పేర్కొన్న రవిచంద్ర, ఎన్సీడీసీ సవరణ బిల్లు సహకార రంగానికి కొత్త ఊపునిచ్చేలా అమలు కావాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ తరపున మరోసారి సంపూర్ణ మద్దతు ప్రకటించారు.

## బీసీ సంక్షేమం, విద్యార్థుల సమస్యలపై పోలీస్ కమిషనర్‌తో చర్చ

**కరపత్రం ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు 12**

మల్కాజ్‌గిరి పోలీస్ కమిషనరేట్ కమిషనర్ సుమతి ని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెరుకు మణికంఠ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ యంగలి గోపి గౌడ్‌లు బుధవారం ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమం, విద్యార్థుల సమస్యలు, సామాజిక అంశాలకు సంబంధించిన పలు విషయాలపై



కమిషనర్ సుమతితో వారు చర్చించారు. అనంతరం కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా సెక్రటరీ సురేష్, విద్యార్థి నాయకుడు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికురాలు పెండెం రమాదేవి మృతి బాధాకరం: చిప్ప వెంకటేశ్వర్లు నేత

- చేనేత భీమా పథకం కింద రూ.5 లక్షల బీమా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి

**కరపత్రం ప్రతినిధి వరంగల్, ఆగస్టు 12**

వరంగల్ నగరంలోని కొత్తవాడ ప్రాంతానికి చెందిన చేనేత కార్మికురాలు పెండెం రమాదేవి (56) అకాల మరణం పట్ల టీ-పీసీసీ చేనేత విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్ప వెంకటేశ్వర్లు నేత తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి తీవ్ర గుండెనొప్పితో రమాదేవి మృతి చెందడం చేనేత కుటుంబానికి తీరని లోటని ఆయన పేర్కొన్నారు. మృతురాలు శ్రీ చాముండేశ్వరి చేనేత సహకార సంఘం సభ్యురాలిగా చేనేత వృత్తిలో ఎంతోకాలంగా సేవలందించారని తెలిపారు. ఆమెకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉండగా, వారంతా చేనేత వృత్తినే



జీవనాధారంగా చేసుకుని కుటుంబాన్ని పోషిస్తున్నారని వివరించారు. రమాదేవి చేనేత భీమా పథకంలో సభ్యురాలిగా ఉండి ప్రతి నెలా త్రిఫ్ట్ చెల్లిస్తున్న నేపథ్యంలో, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అందించే రూ.5 లక్షల చేనేత భీమా సాయం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు శ్రీకాంత్ రెడ్డికి ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు చిప్ప వెంకటేశ్వర్లు తెలిపారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని ఆయన భరోసా ఇచ్చారు. అనంతరం మృతురాలి పార్థివ దేహానికి చిప్ప వెంకటేశ్వర్లు నేత నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శ్రీ చాముండేశ్వరి చేనేత సహకార సంఘం అధ్యక్షుడు శామంతుల శంకర్ లింగం, రుద్ర వీరభద్రయ్య, వేల్పుల సతీష్, ఆడెపు రవి, పెండెం లింగయ్య, దుబాసి శ్రీధర్, ఇండ్ల రాజయ్య, ఆడెపు రమేష్ తదితరులు పాల్గొని మృతురాలికి నివాళులర్పించారు.